

## నాలుగో టెస్టు తుది జట్టులో బుమ్రా..

అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీలో కీలకమైన నాలుగో టెస్టుకు ఒక్క రోజే ఉంది. సిరీస్‌లో వెనకబడిన భారత జట్టుకు చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్ ఇది. సిరీస్‌ను సమం చేయాలంటే గెలవక తప్పని టెస్టులో జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఆకాశ్ దీప్ గాయంతో అందుబాటులో లేడు. ఇక ఏస్ పేసర్ బుమ్రా కూడా ఆడకుంటే పరిస్థితి ఏంటీ? అనే ప్రశ్నలు తలెత్తిన వేళ మహ్మద్ సిరాజ్ ఊహాగానాలకు తెరదించాడు. ఓల్డ్ ట్రఫోర్డు టెస్టు తుది జట్టులో బుమ్రా ఉండడం ఖాయమని చెప్పాడీ స్పీడ్‌స్టర్. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో నెట్స్‌లో చెమటోడ్చుతోంది. కీలకమైన ఈ టెస్టులో బుమ్రా ఆడడంపై కోచ్ గంభీర్ గానీ, కెప్టెన్ గిల్ గానీ నోరు మెదపడం లేదు. మ్యాచ్ విన్నర్ అయిన బుమ్రా ఈ మ్యాచ్ ఆడకుంటే ఇంగ్లండ్ లబ్ది పొందడం ఖాయం అనిపించింది. కానీ, జట్టుకు అవసరమైనప్పుడు నేనున్నానంటూ మైదానంలోకి దిగే యార్కర్ కింగ్ ఓల్డ్ ట్రఫోర్డ్‌లో అడేందుకు సిద్ధంగా ఉన్నాడట.


నిజామాబాద్
మంగళవారం
22.07.2025

సంపుటి : 15 సంచిక: 310
పేజీలు: 5 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక


## ముఖ్యమంత్రి సమీక్ష

- వీడియో కాన్ఫరెన్స్
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** భారీ వర్షాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించడానికి డిజాస్టర్ మేనేజ్మెంట్ సేవలు వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నీటిపారుదల శాఖ రాష్ట్రంలో వర్షాలు రేషన్ కార్డుల పంపిణీ సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.. ముఖ్యమంత్రి కలెక్టర్లకు వివిధ అంశాలపై చేపట్టవలసిన చర్యల గురించి తగిన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలలో వర్షపాతం గురించి ముందే తెలుసుకొని మూడు గంటల ముందు వర్షపాతం అధికంగా గల ప్రాంతాల్లో తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి వర్షం గురించి కమాన్ కంట్రోల్ యూనిట్ ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగుపాటు ప్రమాదాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణ నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దీనిలో భాగంగా దోమల నివారణ గురించి నీటి విలువలు లేకుండా చూడడం గురించి వర్షాల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల గురించి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రిలో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందరూ అందుబాటులో ఉండేలాగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఆసుపత్రులను వైద్యుల యొక్క హాజరును పర్యవేక్షించడానికి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.

కలెక్టర్ల ద్వారా చేయు ఆకస్మిక తనిఖీలు పర్యటన వివరాలు పర్యవేక్షించడానికి రాష్ట్రస్థాయిలో అధికారులను ఏర్పాటు చేసి వారి ద్వారా రోజువారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.. గ్రామీణ, మండల స్థాయిలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. నీటిపారుదల శాఖను ఉద్దేశించి వాటర్ మేనేజ్మెంట్ సరిగ్గా చేయాలి అని సూచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని వాటర్ మేనేజ్మెంట్ పకడ్బందీగా చేయవలెను అని సూచించడం జరిగింది. వ్యవసాయ శాఖకు సంబంధించి ఎరువుల కొరత లేకుండా చూడాలి మరియు కృత్రిమ ఎరువుల కొరత సృష్టించకుండా తగిన చర్యలు చేపట్టాలి అని సూచించారు జిల్లా కలెక్టర్లు వారి వారి జిల్లాల్లో ఎరువుల దుకాణాల వద్ద ప్రతిరోజు స్టాక్ పరిస్థితిని నోటీసుబోర్డుల ద్వారా ప్రదర్శించవలెను ఇట్టి స్టాక్ పరిస్థితిని కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించాలి. ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తున్న సబ్సిడీ యూరియాను వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర వ్యవసాయేతర అవసరాలకు వాడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది కనుక ఇట్టి విషయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించేలా తగిన చర్యలు చేపట్టాలి. రేషన్ కార్డుల పంపిణీ విషయమై ఇప్పటివరకు 7 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు
# నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి

- నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

**ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు**

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, ఇద్దరూ పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కోన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను, 31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గోనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఎంహెచ్ఓ అప్పయ్య, డి ఏ ఓ రవీందర్ సింగ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల గుండెల్లో టిబిజికెఏస్ యూనియన్

- తెలంగాణ రాష్ట్ర సాధనోధ్యమంలో గని కార్మికుల పాత్ర కీలకం
- సింగరేణి కార్మికులంటే కేసీఆర్ కి అమితమైన అభిమానం
- సింగరేణి ని జాతీయ సంఘాలు సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయి
- కార్మికుల హక్కుల సాధన టిబిజికెఏస్ తోన సాధ్యం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**చట్టం రామగుండం :** సింగరేణి కార్మికుల గుండెల్లో టిబిజికెఏస్ యూనియన్ ... తెలంగాణ రాష్ట్ర సాధనోధ్యమంలో గని కార్మికుల పాత్ర కీలకమని సింగరేణి కార్మికులంటే కేసీఆర్ కి అమితమైన అభిమానని, సింగరేణి ని జాతీయ సంఘాలు సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని మాజీ మంత్రి టి.బి.జి.కె.ఎస్ యూనియన్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో కొప్పుల ఈశ్వర్ కి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... సింగరేణి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర లోని బిజేపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు రాజకీయలు చేస్తుందని నిర్బందాల మధ్య ఈ సమావేశం నడుస్తుందని మీటింగ్ కు రాకుండా కార్మికులను,కార్యకర్తలు పోలీసులు బెదిరింపులు, వేదింపులకు గురి చేస్తున్నారని నాయకులకు హెచ్చరించిన, టిబిజికెఎస్ నాయకులను ట్రాన్స్‌ఫర్ లకు చేస్తే బెదిరేదిలేదన్నారు. అక్రమ ట్రాన్స్ఫర్ లపై త్వరలో కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సి.ఎండి.ని కలుస్తామన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులకు పోలీసులు వత్తాసు పలుకు తున్నరని ఇది మంచిది కాదని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలు తిప్పి కొట్టెందుకు, సింగరేణి కాపాడేందుకు టిబిజికెఎస్, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. కార్మికులకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా ,సింగరేణి తొత్తులుగా మారిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికులే బుద్ధి చేబుతారన్నారు. యూనియన్ నాయకుల అక్రమ బదిలిలపై ఈ నెల 23 న కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిల ఆధ్వర్యంలో సియండి ని కలవనున్నని త్వరలోనే కెటిఆర్ ఆధ్వర్యంలో బారీ సభ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ... సింగరేణి లో చరిత్ర సృష్టించింది కేసీఆర్ గారన్నారు. కార్మికులకు కారుణ్యనియామకాల అందించి వారసులు జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఇక్కడ జాఫర్ జామానా నడుస్తుందని కాంగ్రెస్ INTUC యూనియన్ కక్షసాధింపులకు చేస్తున్నారన్నారు. టి.బి.జి.కె.ఎస్ యూనియన్ కు రామగుండం మట్టిబిడ్డ కొప్పుల ఈశ్వర్ ఇంచార్జ్ గా నియమితులు కావడం సంతోషకరమని రాబోవు కాలంలో యూనియన్ గెలవడం ఖాయం అన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట.మధుకర్ మాట్లాడుతూ... సింగరేణి అదికారులు కాంగ్రెస్ కనుసన్నలో నడుస్తూ, కార్మిక నాయకులను అక్రమ బదిలీలు చేస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అదికారుల వేదింపులు అక్రమ బదిలీలకు బయపడేది లేదని రాబోయో రోజుల్లో మా ప్రభుత్వం ఎర్పడ్డాక అధికారులు, పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు టిబిజికె.ఎస్ నాయకులయ మాదాసు రామమూర్తి రమణ రావు పి.టి స్వామి కౌశికహరి నూనే కోంరయ్య సురేందర్ రెడ్డి, పర్లపల్లి రవిఅయులి శ్రీనివాస్ వడ్డెపల్లి శంకర్, వెంకటేష్ పెంట రాజేష్ జేవి రాజు బాదె అంజలి తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమంలో
## పాల్గొన్న కూడా చైర్మన్ ఇనుగాల



**చట్టం / పరకాల :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన హంటర్ రోడ్డులోని టెంపుల్ ట్రీ రోడ్డులో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. అనంతరం అదే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు.

## జూలై 25 నుంచి ఆగస్టు 14 వరకు
## రేషన్ కార్డుల పంపిణీ చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ కే.హేమావతి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు.

## కాంగ్రెస్ మోసం చేసింది
## ప్రజలకు చెప్తున్నా: హరీష్ రావు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట రూరల్ మండల ముఖ్య నాయకుల మీటింగ్ లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాయింట్స్...అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గెలిచింది, ఇప్పుడు తెలంగాణ ఆగమైంది. ఇచ్చిన ఏ హామీ ని నెరవేర్చలేదు... రేవంత్ సర్కార్. 2లక్షల రుణమాఫీ చేస్తానని యాభై శాతం చెయ్యలేదు... 50వేలు, లక్ష, రెండు లక్షలోపు వాళ్లకు కూడా పూర్తి రుణమాఫీ కాలేదు. 18నెలల కాలంలో ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదు, పైగా నిబంధనల పేరుతో 2లక్షల పింఛన్ లను తొలగించారు. 2లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి..12వేల ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశాడు, ఎన్నికల ముందు రేవంత్ మాటలు నమ్మతలేరని రాహుల్ గాంధీ తో హామీ ఇప్పించాడు, ఇప్పుడు రేవంత్, రాహుల్ గాంధీ లు గన్ మెన్ లు లేకుండా అశోక్ నగర్ రావాలి. ఫీజ్ రియంబర్స్ మెంట్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడదల చేయలేదు దింతో, విద్యార్థులు పై చదువులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు, కొందరు విద్యార్థులు చదువు మానేసే పరిస్థితులు వచ్చాయి. మహిళలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణ లక్ష్మికి లక్షతో పాటు తులం బంగారం, కెసిఆర్ కిట్టు...ఇలా అన్నీ పథకాలు బందు చేసి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేయాలి..? ఒక్క హామీని నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో ఏం చెప్పి ఓటు అడుగుతుంది? మేడిగడ్డలో రెండు పిల్లలు కూలితే కాలేశ్వరం కూలిందని ప్రచారం చేయడం నిజంగా సిగ్గుచేటన్నారు. కాలేశ్వరం కూలితే ఇప్పుడు రంగనాయక సాగర్ కు వచ్చే నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. కాలువల ద్వారా నీలిచ్చి కడుపు నింపిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది. ఆరు గంటల కరెంటును 24 గంటల కరెంటుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు 11 సార్లు రైతుబంధు వేశారని, కెసిఆర్ రైతును రాజు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా ఎన్నికలు ఉన్నప్పుడే రైతుబంధు చేస్తున్నారు. మనమంతా కుటుంబ సభ్యులం ఒక కుటుంబంలా... కలిసికట్టుగా పని చేద్దాం. ఎట్లుండే తెలంగాణ ఎట్లా అయింది అనేది గ్రామస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా చర్చలు పెట్టి వివరించాలి. మీ గ్రామాల్లోకి వచ్చే సమన్వయ కర్తలను సమన్వయం చేసుకొని పని చేయాలి, మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. బిఆర్ఎస్ పార్టీ కోసం, నాకోసం పనిచేసిన వాళ్లను కాపాడుకుంటానని వచ్చేది మన ప్రభుత్వమేనని, కెసిఆర్ ముఖ్య మంత్రి అవుతరన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ నెల 27న ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రానున్నారు. ఈ సందర్భంగా చేపట్టిన చలో రాజన్న సిరిసిల్ల జిల్లా సన్నాహక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అవునూరి ప్రభాకర్ ప్రకటించారు. వేములవాడ పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ, వికలాంగులు, పెన్షన్ దారులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పుట్ట రవి, అవునూరి ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి, కో కన్వీనర్ తలారి సురేష్, కత్తెరపాక రవీందర్, పురుషోత్తం రావు, బొడ్డు రాములు, బొడ్డు బాబు, మెట్ట దేవానందం, దొబ్బల ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్, జింక శ్రీనివాస్, తర్రి శంకర్, కొమ్ము రాజశేఖర్, గుడిసె మనోజ్ కుమార్, సామల ప్రతాప్, అవునూరి లచ్చన్న, గుడిపల్లి శంకర్, మేక చంద్రశేఖర్, నారాయణ, దొబ్బల మల్లేశం, మేయర్గు సంపత్, అక్కినపల్లి పరశురాములు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం



**చట్టం న్యూస్ బాన్సువాడ :** సంగారెడ్డి నుంచి నిజామాబాద్ వెళ్తున్న సంగారెడ్డి డిపో ఆర్టీసీ బస్సు బాన్సువాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా సమీపంలో సోమవారం ఉదయం బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కనే పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల పైకి దూసుకెళ్లింది. దీంతో ఆ వాహనాలు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్లే బస్సు ద్విచక్ర వాహనాల పైకి దూసుకొచ్చిం స్థానికులు పేర్కొన్నారు. కొద్దిసేపు ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో పోలీసులు చేరుకొని సమస్యను పరిష్కరించారు. ఈ విషయమై ఆర్టీసీ బాన్సువాడ డీఎం సరిత దేవిని వివరణ కోరగా డ్రైవర్ అలసటగా ఉండటంతో బస్సు అదుపు తప్పిందన్నారు. కండక్టర్ అప్రమత్తమై వెంటనే బస్సును ఆపివేయడంతో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదన్నారు. డ్రైవర్ ను బాన్సువాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు నిమిత్తం పంపించి చికిత్స అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేద్దాం



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో సోమవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ ఆదేశాల మేరకు రెంజల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమారెడ్డి ఆధ్వర్యంలో ఖదీర్ పాష నివాసంలో రెంజల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రెంజల్ మండలంలో గులాబీ జెండాను ఎగరవేలని దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రెంజల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, భూమారెడ్డి మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ నుండి జడ్పిటిసి వరకు, వార్డు మెంబర్ నుండి సర్పంచి వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కార్యచరణతో సైనికులాగా పనిచేసి గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బేదభిప్రాలకు తావు లేకుండా సమిష్టిగా నిరంతరం కృషిచేసి అందరి సహకారంతో మండలంలో అన్ని స్థానిక సంస్థ ఎన్నికలలో గులాబీ జెండాను ఎగరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాటాపూర్ తాజా మాజీ సర్పంచ్ వికార్ పాషా, ఖదీర్ ఖాన్, రఫీక్, , తాడ్ బిలోలి మాజీ సర్పంచ్ తెలంగాణ శంకర్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, తిరుపతి గంగాధర్ (బుజ్జి) రఫీద్దీన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవచారి, కురుమ సాయిలు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ



**చట్టం గాంధారి:** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాలనుసారం గండివేట్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేశ్వర్ ఆధ్వర్యంలో సుమారు 105 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్ల సాయి బాబా, మాజీ ఉపసర్పంచ్ ఇంద్ర గౌడ్, యూత్ అధ్యక్షులు ప్రకాష్ ,బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు యాసిక్ ,సీనియర్ నాయకులు సర్దార్ సింగ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మావురం రాజు తాతయ్యను పరామర్శించిన కంటారెడ్డి తిరుపతి రెడ్డి



**చట్టం రామాయంపేట :** నిజాంపేటకు చెందిన బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మవురం రాజు తాత మావురం పెంటయ్య గత రెండు రోజులుగా అస్వస్థతకు గురైనాడు. ఈ క్రమంలో పెంటయ్యను రామాయంపేటలోని నరేన్ హాస్పిటల్ లో చేర్పించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఈ మేరకు సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి రామయంపేటకు విచ్చేసి చికిత్స పొందుతున్న మావురం పెంటయ్యను పరామర్శించారు. అన్ని రకాలుగా అండ ఉంటానని అతనికి భరోసా కల్పించారు. ఈ సమయంలో కంటారెడ్డి తిరుపతిరెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో ఎల్ఓసి అందజేత



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు మైసమ్మ, కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్ల లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా బాధితునికి ఎల్ఓసి ని అందజేశారు. ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు సాయం చేసిన దేవుడు "మోహన్"



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బెల్ల సిద్ధరాములు ఇటీవల గుండెపోటుతో మరణించారు.అలాగే కొమ్మట శ్రీధర్ అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి మరణించడంతో సోమవారం ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్, ఇరువురి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5వేల చొప్పున 10 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ పక్షాన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్, జిట్టి మారుతి, వై.వెంకటేశం, లింగం గౌడ్, పట్టణ అధ్యక్షుడు బాబు, మోహన్ రెడ్డి, బోయిని చంద్రం, సురా రాములు, గరుగుల శ్రీనివాస్, సామల మహేష్, సుధాకర్, వినోద్ నాయక్, రాజు నాయక్, భూమా గౌడ్, అబ్దుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మోస్రాలో బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం



చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో సోమవారం స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల గురించి పార్టీని బలోపతం చేయదానికి కార్యకర్తలకు నాయకులతో స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సర్పంచును స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ జడ్పీటీసీ గా గెలిపించుకోవాలని కార్యకర్తలకు తెలియజేశారు.

## పద్మశాలి కళ్యాణ భవనంలో పద్మశాలికులోన్నతి సంక్షేమ సర్వసభ్య సమావేశం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం స్థానిక పద్మశాలి కళ్యాణ భవనంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ నిర్వహించారు. ముందుగా తమను ఎన్నికలలో గెలిపించి సంఘ అభివృద్ధికి, సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు కోరుట్ల పద్మశాలి శాశ్వత సభ్యులకు తమ కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. వారి కార్యవర్గం ఏర్పడిన నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు,దసరా దుర్గా నవరాత్రి ఉత్సవాలు అలాగే పోప వారి ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ పురాణ ప్రవచనాలు 10 రోజులపాటు ఘనంగా నిర్వహించాలని, పద్మశాలి యువత ఉచిత వైద్య శిబిరం, స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం రోజున క్విజ్ పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు, కామ దహనం, హోలీ పండుగ, మార్కండేయ జయంతి, వసంత పంచమి, శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ వార్షికోత్సవం, అన్నదానం, మహాశివరాత్రి రోజున భక్తి సంగీత విభావరి, ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణ కార్యక్రమం,సంఘ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారిచే టుడి ఎకో, ఈసీజీ పరీక్షలు నిర్వహించామని పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు,ఆషాడ మాస బోనాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలు సంఘ శాశ్వత సభ్యుల, నాయకుల సహాయ సహకారాలతో చేశామని ఇకముందు కూడా మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అనంతరం సంఘ కోశాధికారి అందె రాజ్ కుమార్ గారు సంఘ ఆదాయంఖర్చులు వివరించి బ్యాలెన్స్ షీటును హాజరైన పద్మశాలి సంఘ శాశ్వత సభ్యులకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పోప అధ్యక్షులు అందె శివప్రసాద్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్ ,టీఆర్పిఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్, గద్దం మధు, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్లు ఎంభేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, పోప ప్రధాన కార్యదర్శి భోగ శ్రీధర్, గుండేటి రాజశేఖర్, గుంటుక రాజు, సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమార స్వామి, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్, నల్ల ప్రశాంత్,పడాల గణేష్, చెన్న శ్రీనివాస్, గాజుల మధు, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి రాదం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు బైరి ఆనంద్, గాజెంగి మనీష్, కటకం శివకుమార్, బాసని రాజు, కస్తూరి కళాధర్, సంఘ పెద్దలు ఎక్కల దేవి గంగాధర్, గాజెంగి లక్ష్మీపతి, రుద్ర సుధాకర్, చెన్న విశ్వనాథం, కటుకం గణేష్, గోనె శంకర్, కటుకం జగదీశ్వర్, ఆడెపు నరేష్, కటుకం దివాకర్, సిరిపురం రాజేశ్వర్,వాసం భూమేశ్వర్, ఎనుగందుల ప్రసాద్, భాష భూమేశ్వర్,మాసం శంకర్, ఉషకోల శంకర్, పద్మశాలి సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కైరంకొండ రాజ్ గంగాధర్, కోశాధికారి అందె రమేష్, యువత మాజీ అధ్యక్షులు ఎక్కలదేవి నవీన్, కస్తూరి జ్ఞానేశ్వర్, గజ్జెల్లి రాజ్ కుమార్, పద్మశాలి మీడియా మిత్రులు మిట్టపల్లి రమణ, సాంబార్ మహేష్, పిన్నంశెట్టి రాము, మాసం శంకర్, శంకర్, కటకం సురేందర్, చెన్న రవి, కటుకం శంకర్, ఎక్కలదేవి శ్రీధర్, రమణ, గుంటుక ప్రశాంత్ పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలంటూ బిజెపి శ్రేణుల పాదయాత్ర



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రంలోని సోమన్న గుట్ట దేవాలయం వద్దనుండి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాలతో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి చిట్నేని రఘు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి భారీగా తన పార్టీ శ్రేణులతో కలిసి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలంటూ నినాదాలు చేస్తూ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రకు ముఖ్యఅతిథిగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరై సోమనాథేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ...2014లో షుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో చెరుకు పండించే రైతులందరూ భారీగా నష్టపోయామన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్టరీ తెరిపిస్తామంటూ కాలం వెలదీస్తూ చెరుకు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పండిన చెరుకు వేరే ప్రాంతాలకు తరలించడంతో భారీగా నష్టపోతున్నామని ఇప్పటికైనా బిజెపి పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక దృష్టి పెట్టి ఫ్యాక్టరీ తెరిపించాలని వేడుకొన్నారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ....గతంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చెరుకు ఫ్యాక్టరీ తెరిపిస్తానని ప్రగల్బాలు పలికి తెరిపించలేకపోయాదని అన్నారు. తెరిపించకపోతే గేటుకు ఉరివేసుకుంటానని రైతులకు మాటిచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పాదయాత్ర సమయంలో ఇక్కడ రాత్రి బస చేసి ప్రభుత్వం ఏర్పడినాక తక్షణమే ఫ్యాక్టరీ తెరిపిస్తాని దేవుడు మీద ప్రమాణం చేసి మాట్లాడారని అన్నారు. ప్రజలను మభ్యపెట్టెందుకు కమిటీ వేసినట్టుగా వేసి దాని ఊసే మర్చిపోయారని బిజెపి పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో ఫ్యాక్టరీ తెరిపించడం చేతకాదని ఎంపీ అరవింద్ కు లేఖ ఇస్తే తక్షణమే ఎంపీ అరవింద్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి స్థానిక ఎన్నికల కంటే ముందే ఫ్యాక్టరీ తెరిపిస్తారని బిజెపి పార్టీ పక్షాన భరోసా వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి. జాఫర్ రిజ్వి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం /పరకాల :** హనుమకొండ లోని వాసవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జాఫర్ రిజ్వి ని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఏకు రాజు, ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్వీ విద్యార్థుల ఉద్యమం



**చట్టం, బాసర :** గోదావరి నదిలో తెలంగాణకు న్యాయమైన నీటి వాటా లభించే వరకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలనే నినాదంతో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ కళాశాల ప్రధాన గేటు ముందర బిఆర్ఎస్వి విద్యార్థి యువకులు నిరసన తెలుపుతూ ఈ ఉద్యమం ద్వారా ప్రతి కళాశాల, ప్రతి విద్యార్థికి గోదావరి నీటి ప్రాముఖ్యతను వివరించి, చైతన్యం కలిగించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన గేటు ముందరలో శాంతియుతంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణ గోదావరి వాటాలో సుమారు 200 టీఎంసీల నీరు కోల్పోయే ప్రమాదాన్ని విద్యార్థులకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలు తెలంగాణ ప్రజలపై చేస్తున్న నీటి అన్యాయాన్ని ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు బాబారోళ్ళ శ్రీకాంత్, రవికుమార్, పూరుమ శెట్టి, ధనంజయ్ సిందే. వంశి రెడ్డి, సంతోష్, పోశెట్టి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సుదర్శన మరియు శ్రీ రాజాశ్యామల త్రయట్నీకా యజ్ఞ మహోత్సవం



చట్టం రామగుండం : రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తూడీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మన గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత నందు లోక కల్యాణర్థం తేది 21072023 నుండి 3రోజుల పాటు అనగా 23072025 వరకు శ్రీ మహా సుదర్శన మరియు శ్రీ రాజాశ్యామల త్రయట్నీకా యజ్ఞ మహోత్సవం ప్రారంభం జరిగింది.స్థానిక gm కాలనీ సత్య సాయి నిలయం లో జరుగుతున్న ఈ మహాయజ్ఞంలో దేశానలుమూలల నుండి వివిధ పీఠాధిపతులు హాజరు అవుతున్నారు. దీనిలో భాగంగా మొదటి రోజు వేదమంత్రోచరణాల మధ్య శ్రీ మహా గణపతి పూజ, స్వస్తి పుణ్యవహచన, పంచాంగవ్య ప్రాసన, ప్రధాన బ్రాహ్మకలశ స్థాపన, శ్రీచక్ర నావర్చన, అగ్ని ప్రతిష్ట, శ్రీ గణపతి మరియు రుద్ర హోమం మహానివేదన, మంత్రాపుష్పం ఘనంగా నిర్వహించారు,మొదటి రోజు పీఠదిపతులు శ్రీ శ్రీ శ్రీ రాజ రాజేశ్వర పిఠాధిపతి అంబికేశ్వర నంద స్వామి, శ్రీ శ్రీ శ్రీ త్రిశక్తి షణ్ముఖనంద స్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ కరుణనంద గిరి స్వామి, శ్రీ మాత మహేశ్వరి ,శ్రీ శ్రీ శ్రీ అభినవ కల్యాణ నంద భారతి స్వామి, శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి వార్లు విచ్చేసి మహా యాగాన్ని నిర్వహించారు. రెండవ రోజు మహా సుదర్శన యాగం మరియు కుంకుమ పూజ నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత భక్తజనులతో పాటుగా త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు మరియు అరవింద్, కోమల మహేష్, మచ్చ విశ్వాస్, మీసాల కృష్ణ,కుమారస్వామి, అమ్మ రాజు, మల్లేశ్వర్ రావు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో చోరీ

చట్టం న్యూస్ లింగంపేట్ : లింగంపేట మండలంలోని పోతాయిపల్లి గ్రామ సమీపంలో ఉన్నటువంటి పెద్దమ్మ ఆలయంలో దొంగతనం జరిగిందని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంద బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీగా ఆలయంలో పూజలు చేసేందుకు సోమవారం ఉదయం ముదిరాజ్ కులస్తులు వెళ్లారు తాళాలు పగలగొట్టడంతో అనుమానం రావడంతో ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. అమ్మవారి గర్భగుడిలోని ఆలయం సంబంధించిన తాళాలు పగలగొట్టారు అన్నారు. సమాచారం మేరకు ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారి గర్భగుడిలో తాళం పగలగొట్టి అందులోకి చేరబడి అమ్మవారుకు చెందిన మూడు పుస్తెలు. అమ్మవారి ముక్కు పుడక హుండీలో నగదు ఏంప్లిఫయర్ ఆలయంలోని విలువైన వస్తువులు దొంగతనం చేశారన్నారు.

## ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**చట్టం న్యూస్ బాన్సువాడ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలు బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ - "కింది స్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అధిరోహించడం అనేది మామూలు విషయం కాదు. ఇది ఎంతో సాధన, పట్టుదల, ప్రజాప్రేమకు నిదర్శనం. ఖర్గే ఒక అణగారిన వర్గానికి చెందినవారు కావడం, ఆయన ఎదుగుదల వెనుక కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూనే ఉంది" అని పేర్కొన్నారు. అధ్యక్షుడు ఖర్గే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యకర్తలు కేక్ కట్ చేయడం, సేవా కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై నడిచి పార్టీ బలోపేతానికి ఖర్గే నాయకత్వంలో కృషి చేయాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ ఏర్వాల కృష్ణా రెడ్డి, జంగం గంగాధర్, గుడాల నగేష్, నార్ల సూరి, ఎజాజ్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, గోపాల్ రెడ్డి, వాహబ్, బాబా, అజీమ్, కొట్టం గంగాధర్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్ అలిమొద్దీన్, నందు సెట్, డైరెక్టర్ సాయిలు, గౌస్, ఇలియాస్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గావు రంగాలు, పోతారాజుల విన్యాసాలు



**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ ఉజ్జయిని మహంకాళి దేవాలయం రెండవ రోజు జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయం వద్ద చేరిన భక్తుల కోలాహలం మధ్య పోతరాజు శరత్ లింగ గావు పట్టి ఆహుతులను అలరింపచేశారు. అనంతరం ఏర్పుల సుజాతకు అమ్మ వారి అవహించగా దేవదూతగా పూనకం వచ్చి భవిష్యవాణి వినిపించారు. గ్రామ దేవతలకు మొక్కిన మొక్కులు చెల్లించి తృప్తి చేస్తే భక్తులను మంచిగా చూసుకుంటానని భవిష్యవాణి వినిపించారు. గ్రామం తరపున తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ సర్పంచ్ శివమ్మ, నాయకులు బొల్లు నాగులు, మామిండ్ల శ్రీనివాస్, మన్నె శ్రీనివాస్ రావు, అనిల్ కుమార్, బంగారుగాళ్ల రామస్వామి, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, గైనిభైటి భాస్కర్ గౌడ్, గుర్రం రాము, కమ్మరి శ్రీధర్ తోపాటు అన్ని కుల సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆద్యంతం ఓవైపు వర్షం మరోవైపు భాజా భజంతులతో తొట్టెల ఊరేగింపు పోతరాజుల విన్యాసాలు యువకుల కేరింతలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది.

## వర్షా కాల పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిఆమోదించాలి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ప్రస్తుతము జరుగుతున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాలలోనే చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరతరాలుగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉద్యోగ అన్ని రంగాలలో తీరని అన్యాయానికి అణచివేతకు గురైన బీసీలకు రాజ్యాధికారంలో న్యాయమైన వాటా వచ్చినప్పుడే వారి సమస్యలకుపరిష్కారం లభిస్తుందన్నారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించి బీసీల సంక్షేమానికి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం లో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, మహిళా రిజర్వేషన్లలోబీసీ కోటా నిర్ణయించాలని మొదలైన డిమాండ్స్ కోసం దేశ వ్యాప్తంగా జరుగుతున్న బీసీల ఉద్యమాలు దృష్టిలో పెట్టుకుని ఈపార్లమెంటు సమావేశాలలోనే బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపచేయటంతో పాటుబీసీల డిమాండ్సఅన్నింటినీ అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గవర్నర్ ద్వారా కేంద్రానికి బిల్లులు పంపించిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధ్యతా రాహిత్యమన్నారు. తెలంగాణ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ బిల్లులను ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని, లేనిచో బీసీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం యూనిట్ సభ్యుల సక్సెస్ సంబరాలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణము లోకల్ టాలెంట్ మెట్‌పల్లి బ్యానర్ పై నిర్మించిన బెట్టింగ్ ఒక యువత కథ షార్ట్ ఫిలిం యూట్యూబ్లో ప్రజాదరణ పొందుతున్న శుభసందర్భంగా బెట్టింగ్ షార్ట్ ఫిలింలో నటించిన వారితో కేక్ కట్ చేసి సక్సెస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు శివ చౌదరి మాట్లాడుతూ బెట్టింగ్ ఓ యువత కథ యూట్యూబ్ లో విడుదల చేసిన వెంటనే అత్యధిక ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ఓ సందేశాత్మక చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలియజేశారు. చిత్రంలో నటించిన, తోడ్పాటు అందించిన వారితో కేక్ కట్ చేసి సక్సెస్ సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లా వెంకటేష్, దాసరి విక్కీ, రాము రవీందర్, అబ్దుల్ వహీద్, జాఫర్, వెంకటేష్, నన్నప్ రాజ్ రవిరాజ్, దర్శకులు శివా, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ మండల కేంద్రంలో చోరీ



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో సాయి మాధవ్ నగర్ కాలనీలో సోమవారం మిట్ట మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. బాధితులు పోలీసుల సమాచారం ప్రకారం సాయినాథ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం వేరే గ్రామానికి వెళ్ళగా ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలు ఉన్న రెండు తులాల బంగారు గొలుసు అపహరించారని, అనంతరం 330 నిమిషాల ప్రాంతంలో బాధితుడు కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి దీంతో దొంగతనం జరిగినట్లు విషయాన్ని వెంటనే గ్రహించి ముధోల్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సిఐ మల్లేష్, ఎస్సై పెర్రిస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడికి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని దాదాపు రెండు లక్షల పైగా విలువగల బంగారాన్ని గుర్తినని దుండగులు అపహరించిన మాట విధితమే అని గ్రహించి ముధోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎంతటి వారైనా సరే వారిని పట్టుకుని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బాధితుడికి తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
మంగళవారం
22.07.2025



# గడి గురుజు ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు

**▶ అనుమతల నిర్మాణం కోసం కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషి వల్లనే కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోరుట్ల మున్సిపల్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ గడి గురించి ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కయ్యూమ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ లు మాట్లాడుతూ కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 ఫిట్ల లోపు నూతన కట్టడాలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడ్డి గురుజు ప్రజలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు గడి గురుజు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులను కలిసి ఇట్టి విషయం వివరించారు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారీ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. మిగిలిన ప్రాంతాల్లో అనగా 15 ఫీట్ల పరిధి దాటి తరువాత ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకు జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు ఇట్టి విషయమై కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరిక మేరకు 15 ఫిట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు అనుమతులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యార్థం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విషయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులకు విన్నవించి ప్రజల సౌకర్యార్థం ఇంటి నిర్మాణాల కోసం జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తే అది మేమే చేశామని స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేతలు వాట్సాప్ గ్రూపులో ఫేస్బుక్లో ట్విట్టర్లలో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తానే చేశానని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఓడిపోయిన ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడి గురుజు ప్రాంతంలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జువ్వాడి నర్సింగరావు కృషి వలన గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్లు దాటిన తర్వాత ఇంటి నిర్మాణాలకు ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**చట్టం / పరకాల :** పరకాల పట్టణం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు మల్లికార్జున్ ఖర్గే ఆయన పార్టీ కి సేవలో చేస్తూ ప్రజాసేవకు అంకితమై ఇందిరా గాంధీ కుటుంబంలో కుటుంబ సభ్యుడిగా పేరు పేరున్న మహానేత మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ కి తోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న నాయకుడు మల్లికర్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. సోమవారం పరకాల పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది అని కొయ్యాడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ, పసుల రమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్, గూడెల్లి సదన్ కుమార్, చెరుపల్లి మొగిలి, సుదమల్ల కిషోర్, గుట్ట రమేష్, గడ్డం శివ, సదానందం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేబుల్ ఆపరేటర్ల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేబుల్ ఆపరేటర్ల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని కార్మిక భవన్లో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షుడిగా రమేష్ చందర్ (కొండపాక) ప్రధాన కార్యదర్శిగా ఇట్టమైన బాబు (చిన్నకోడూరు) కోశాధికారిగా గడ్డం శ్రీనివాస్ గౌడ్ (సిద్దిపేట) ఏకగ్రీవ ఎన్నికయ్యారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా గోపాలస్వామి, ఉపాధ్యక్షులుగా చిలువేరు భగవాన్ (కోహెడ) బీర్కూర్ రవీందర్ (చేర్యాల) పోలోజు మల్లేశం (నంగునూరు) దుర్గా దాస్ (తోగుట) సహాయ కార్యదర్శులుగా ముత్యాల సంతోష్ రెడ్డి (సిద్దిపేట) పోతారం మురళి (మిరుదొడ్డి) నాగయ్య (బెజ్జంకి) ఐలయ్య (మద్దూరు) ఎన్నికయ్యారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, శశిధర్ మాట్లాడారు. జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లందరూ ఏకతాటి పైకివచ్చి తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. వారి సమస్యల పట్ల సిఐటియు కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## సీఎంఆరెఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆరెఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయక నిధి కింద 11 లక్షల 9వేల రూపాయల విలువ గల 41 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తోంది. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నాం. అలాగే మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం," అని అన్నారు. అలాగే రైతుల కోసం రైతు బంధు అమలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతో ఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేస్తూ రైతుల భాద్యతను తగ్గించామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు రేషన్ కార్డుల పంపిణీ: రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి నూతన బియ్యం కార్డులను అందజేశారు. గ్రామస్థులు ఆయనను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజల ఆశలు కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా బియ్యం కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడిందని, అందులో భాగంగా ఈ రోజు తిర్మన్‌పల్లిలో 216 మందికి కార్డులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందిస్తున్నామని, అలాగే ఈ కార్డుల ద్వారా ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, ఆయుష్మాన్ భారత్ హెల్త్ స్కీమ్ వంటి పథకాలు లభిస్తాయని వివరించారు. గత పదేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాలను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మొత్తం 23,172 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర ప్రసాద్, డీఎస్ఓ, ఎమ్మార్వో వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ భాషా, సాహిత్యాలకు దాశరథి స్ఫూర్తి: డా. కవితారెడ్డి

**చట్టం ఇందూరు :** తెలంగాణ సంస్కృతి, భాషలకు మహాకవి డా. దాశరథి కృష్ణమాచార్య చేసిన సేవలు అనిర్వచనీయమని, ఆయన శతజయంతి ఉత్సవాలు తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని డాక్టర్ కవితారెడ్డి అన్నారు. దాశరథి శతజయంతి ఉత్సవాల్లో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆమె, ఈ వేడుకలను నిర్వహిస్తున్న గాయకులకు, కళాకారులకు, కవులకు పాదాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ, నా స్నేహితులు ఎప్పుడూ నీ తెలంగాణ భాష ఇట్లా ఉంటది ఏంది?' అని అడుగుతుంటారు. నేను రాయలసీమ కోడలైనా, మా భాష ఇట్లనే ఉంటది. తెలంగాణ అంటే నాకు చాలా ఇష్టం. మా పెద్దలు, తాతలు, మేనమామలు రజాకార్ల పాలనలో వరంగల్ జైల్లో ఉన్నారు. తెలంగాణ గురించి పోరాటం చేశారు. మాది నల్గొండ అడ్డ, తెలంగాణ బిడ్డ అని చెబుతాను. ఎవరైనా అడిగితే ఉద్యమాల గడ్డ నల్గొండ బిడ్డనని చెబుతాను అని అన్నారు. చిన్న కవిత్వం చెప్పి, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## సింగరేణిలో కాంట్రాక్టర్ వెంకటేష్ ఆగడాలు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఇబ్బందులు



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలంలో గల ఆర్జీ 3 సింగరేణిలో టెండర్ పొందిన కాంట్రాక్టర్లలో గత 18 సంవత్సరాలుగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా చేస్తూ ఉపాధిని పొందుతున్నామని ప్రస్తుతం వాళ్లకు అదే జీవనాధారంగా మారిందని 2025 మార్చి నెలలో వచ్చిన టెండర్లలో భాగంగా సెక్యూరిటీ సేవలపై శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ కాపార్తి వెంకటేష్ ఒక సంవత్సరానికి గాను 2025 మార్చి నెలలో టెండర్ పొందారని టెండర్ నిబంధనల ప్రకారం శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో ప్రస్తుతానికి 26 ఉద్యోగులకు 36 మంది ఉన్నారని అప్పుడు ఒక నెలలో 21 మాస్టర్లు వస్తాయని కానీ టెండర్ నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతానికి మరో ఆరుగురిని కొత్తవారిని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా తీసుకుంటున్నారని తద్వారా సెక్యూరిటీ గార్డ్స్ 15 నుంచి 18 మాస్టర్లు మాత్రమే వస్తాయని తద్వారా వారు ఆర్థికంగా నష్టపోతారని కుటుంబ పోషణ భారంగా మారుతుందని సోమవారం రోజు ఆర్జీ 3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శబిరుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. డ్యూటీలో కాంట్రాక్టర్ సూపర్వైజర్ ఇబ్బందులు పెట్టడాన్ని ఏఎస్ఓ కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ తమ సమస్యలను తెలిపారు. ఏఎస్ఓ సానుకూలంగా స్పందిస్తూ డ్యూటీలు సక్రమంగా చేయాలి. జీతాలు ప్రతి నెలలో 7 తేదీ లోపు పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్మిక నాయకుడు ముదుత శంకర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ వెంకటేష్ తన ఆగడాలు అంతా ఇంత కాదు సెక్యూరిటీ గార్డ్స్ ను డ్యూటీలో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. టెండర్ నిబంధన ప్రకారం 35% ఉద్యోగులు ఉండగానే పొమ్మని లేక పొగ పెడుతూ ఉద్యోగులను ఇబ్బందుల గురిచేస్తూ ఆర్థికంగా నష్టపోయేలా చేస్తూ ఉద్యోగం వదిలి వెళ్లిపోయేలాగా పరిస్థితులను కల్పిస్తున్నాడు. ఎ కొంచెం అవకాశం దొరికిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పై పెనాల్టీలు వేస్తున్నాడు. టెండర్ నిబంధనను గాలికి వదిలేసి కొత్త వాళ్లను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ గా తీసుకుంటున్నాడు. ఇతనిపై సింగరేణి ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎలాంటి మార్పు కనిపించడం లేదని అధికారులు చెప్పిన కాపర్తి వెంకటేష్ వినడం లేదని అంతేకాకుండా తూముల రాజేష్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తికి సూపర్వైజర్ గా ఉద్యోగంలో పెట్టుకున్నాడని అసలు సూపర్వైజర్ ఉద్యోగానికి ఎక్స్ సర్వీస్ మెన్ ను ఉద్యోగంలో పెట్టాలని టెండర్ నిబంధనలకు వ్యతిరేకంగా పెట్టారని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ గోడును జన సముద్రం న్యూస్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధిని సంప్రదించారు. వారు జీతాలు ఆలస్యంగా కాంట్రాక్టర్ ఇవ్వడంపై ఫోన్ కాల్ ద్వారా మాట్లాడితే ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సానుకూలంగా స్పందిస్తూ ప్రతి నెల ఏడవ తేదీ లోపు వచ్చేలాగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు ముదుత శంకర్ , గుత్తికొండ రాజేందర్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఎన్. సారయ్య, కె. శ్రీనివాస్, జె.తిరుపతి, పి .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల హాస్టల్‌లో బాలికలకు ఫుడ్ పాయిజన్

**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్లో నాసిరకం చికెన్ వల్లే బాలికలు అస్వస్థతకు గురయ్యారని హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి తెలిపారు. ఆదివారం మధ్యాహ్న భోజనానికి చికెన్ ఇవ్వాల్సి ఉండగా చికెన్ సరఫరా చేసే వారు ఆలస్యంగా ఇవ్వడంతో సాయంత్రం వంట చేసినట్లు తెలిపారు. చికెన్ వాసన రావడాన్ని వంట సిబ్బంది తనకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

**ఫుడ్ పాయిజన్ పై స్పందించిన డీఈవో**

మోర్గి మోడల్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ ఘటన తెలిసిందే. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు స్పందించారు. విద్యార్థులు చికిత్స పొందుతున్న ఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆయన చేరుకున్నారు. పాఠశాల సిబ్బందిని ఫుడ్ పాయిజన్ గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ నిర్లక్ష్యం జరిగిందో తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులను పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.



**ఫుడ్ పాయిజన్ ఘటనపై తుది నివేదిక అందిస్తాం... ఆర్డీవో**

మోర్గి మోడల్ పాఠశాలలో చికెన్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం తుది నివేదికను జిల్లా కలెక్టర్ కి అందిస్తామని నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి తెలిపారు. నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అస్వస్థతకు గురైన బాలికలతో మాట్లాడి ఆయన వివరాలు సేకరించారు. వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. బాలికలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## నవీపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సి పి సాయిచైతన్య

**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య రాత్రి సమయంలో నవీపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా పర్యవేక్షించి, పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సమర్థవంతమైన సేవలు అందిస్తూ, సత్వర న్యాయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పనివిధానాన్ని సీపీ అడిగి తెలుసుకున్నారు. 5S విధానం అమలు అవుతుందా లేదా అని పరిశీలించారు. వాహనాల పార్కింగ్ వ్యవస్థను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రజలకు అవగాహనపై దృష్టి**

సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వాణిజ్య సముదాయాలు, గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, చౌరస్తాలలో ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, ద్విచక్ర వాహనదారులకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నందున తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.

**నేర నియంత్రణపై ఆదేశాలు**

రౌడీషీటర్ల దినచర్యను ప్రతిరోజు పర్యవేక్షించి, వారు మళ్లీ ఎలాంటి నేరాలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, వారి ఆగడాలను పూర్తిగా అణచివేయాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, గంజాయికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. సైబర్ మోసగాళ్ల నుండి ప్రజలు మోసపోకుండా అప్రమత్తం చేయాలని, గేమింగ్ యాప్‌ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా సిబ్బంది సాధకబాధలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యవేక్షణలో నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్, నవీపేట్ ఎస్‌హెచ్‌ఓ కే. వినయ్ లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోదా రామకృష్ణ



**చట్టం / పరకాల :** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ కలిసి శాలువా కండువాతో సత్కరించి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ నుండి ముత్యంపేట వరకు రైతుల పాదయాత్ర విజయవంతం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ముత్యంపేట వద్ద జూలై 20న ముగిసిన రైతుల పాదయాత్ర అనేక మంది ప్రజల మద్దతుతో విజయవంతంగా కొనసాగింది. మల్లాపూర్ కనక సోమేశ్వర కొండ వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర, ముత్యంపేట చక్కర కర్మాగారం వద్ద ముగిసింది. పాదయాత్రకు గ్రామాల వారీగా విశేష స్వాగతం లభించింది. రైతులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపిన తీరును నాయకులు అభినందించారు. బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంతో కృషి చేశారు. "మాకోసం నడుస్తున్నావు అన్నావు, మేము కూడా నీతో నడుస్తాం" అని పలువురు అన్నదాతలు ఆందోళనకు సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, కార్యకర్తలకు, భద్రతా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తాటి,ఈత మొక్కలను నాటిన మల్లేశం గౌడ్



**చట్టం /పరకాల :** పరకాల మండలంలోని లక్ష్మీపురం, నాగారం గ్రామలలో సోమవారం పరకాల ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులు తాటి, ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, లక్ష్మీపురం మాజీ సర్పంచ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, ఎక్సైజ్ ఎస్ఐ సులోచన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతవృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎక్సైజ్ ఎస్సై సులోచన, లక్ష్మీపురం నాగారం గౌడ సంఘ నాయకులు ఆముదాలపెల్లి తిరుపతి గౌడ్, ఏరుకొండ సంతోషం గౌడ్, బోలిపెల్లి మల్లయ్య గౌడ్, ఆముదాలపెల్లి యాదగిరి, ఓదెలు,రవీందర్, గడ్డం నరహరి, మార్క శ్రీను, దూలం శ్రీను, కట్టగాని సుధాకర్, కిరణ్, మార్క రాజయ్య, సుధాకర్, పర్శయ్య, పరకాల ఎక్సైజ్ సిబ్బంది, గౌడ గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఆవేదన – కులగణన సర్వే భత్యం ఇంకా లభించలేదు



**చట్టం బాసర :** బాసరలోని రాజీవ్ గాంధీ సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం (ట్రిబుల్ ఐటీ)లో ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న దాదాపు 8,000 మంది విద్యార్థులలో 1,539 మంది విద్యార్థులను ఇటీవల కులగణన సర్వేలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం ద్వారా సేవలకు తీసుకెళ్లారు. ప్రతిరోజు 30 రూపాయల చొప్పున భత్యం అందించాలని ముందుగా హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆ డబ్బులు అందలేదు. ఈ నేపథ్యంలో సర్వేలో పాల్గొన్న విద్యార్థులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఓటింగ్ బూత్‌లో సీసీ కెమెరాలు అమర్చడం, టెక్నికల్ మద్దతుతో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడంలో అధికారం సమర్థంగా వ్యవహరించినప్పటికీ, ఇప్పుడు తాము చేసిన పనికి భత్యం ఇవ్వకపోవడం బాధాకరమని విద్యార్థులు చెబుతున్నారు. తాము ప్రభుత్వానికి సేవలందించిన తర్వాత కూడా సరైన పారితోషికం అందకపోవడం అన్యాయం అని విద్యార్థులు పేర్కొంటున్నారు. త్వరలోనే తమకు న్యాయం చేయాలని, అందిన పనికి గౌరవం దక్కించాలని వారు కోరుతున్నారు.

## నిర్మల్ నుండి ముంబై నాలుగు లైన్ల జాతీయ రహదారికి పచ్చ జెండా



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ నుండి కళ్యాణ్ ముంబై NH 61 ప్రస్తుత రెండు(2) వరుసల రోడ్డును తెలంగాణ పరిధిలోని 53 కి.మీ లు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. గతంలో స్థానిక ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాల్వాయి హరీష్‌మరియు ఎంపీ గోడం నగేష్ డిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ కి ఈ రోడ్డు విస్తరణ పనుల పై విన్నవించడం జరిగింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 15 రోడ్లను నాలుగు వరుసల జాతీయ రహదారులుగా నిర్మాణం చేపట్టుటకు రూ. 33,690 కోట్ల వ్యయంతో 2028 సంవత్సరం వరకు పూర్తి చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి డీ పి ఆర్ ను త్వరగా తయారు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలతో పాటు, ట్రాఫిక్ సమస్యలు కూడా తీరనున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో నిర్మల్ జిల్లా కు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లు కేంద్ర ప్రభుత్వానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కుబిజెపి నాయకులు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామస్తులు జిల్లా వాసులు మండల కేంద్ర ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా తెలంగాణలో గడిచిన 11 సంవత్సరాలలో వేల కి.మీ ల జాతీయ రహదారులను కేంద్రం ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని అన్నారు.

## ఐబీఎస్ఎస్ ఇబ్రహీంపట్నం కమిటీ ఎన్నిక



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఈరోజున అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి యస్ యస్) జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండలంలో శ్రీ ధర్మారం వేంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ లో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షులు సమావేశంను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బంజరాలను పది శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుక పడ్డారని వారిని చైతన్యం చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం మండల నూతన అధ్యక్షులుగా మాలోత్ రమేష్‌నాయక్ గ్రామం ఎర్రాపూర్ తండా, ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాందేవ్ నాయక్ గ్రామం తిమ్మాపూర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ విజయ్ నాయక్, జిల్లా నాయకులు భానోత్ రవి నాయక్, మాలోత్ ప్రశాంత్ నాయక్, భూక్యా సురేష్‌నాయక్, మహేష్‌నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా కు చెందిన (అస్సాం రైఫిల్స్) జవాన్ మృతి



**చట్టం నేరడిగొండ :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూరు మండలం, వర్త మన్నూరు గ్రామానికి చెందిన, నలువాల ఆకాష్ (24) అస్సాం రైఫెల్స్ జీడి విభాగంలో జవానుగా విధులు నిర్వహిస్తూ మృతి చెందారు.. పేద కుటుంబం నుంచి దేశ సేవకు కఠోరమైన శిక్షణను పొంది, అనతి కాలంలో చనిపోవడం వలన వారి నీరుపేద అమాయకమైనటువంటి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్న దృశ్యం అందరినీ కలిచివేసింది..

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# పీడిత ప్రజల గొంతుక దాశరథి కృష్ణమాచార్య

తెలంగాణ ప్రజల కన్నీళ్లని అగ్ని ధారగా మలచి నిజాం పాలన మీదికి ఎక్కు పెట్టిన మహా కవి దాశరథి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి కృష్ణమాచార్య చిరస్మరణీయుడు నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించిన ఉద్యమ సేనాని ఓ నిజాం పిశాచమా కానరాదు నిన్ను బోలిన రాజు మాకెన్నదేనని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నిజాం రాజు తరతరాల బూజు అని గొంతెత్తిన కవి దాశరథి గా పేరు గాంచిన దాశరథి కృష్ణమాచార్యలు జూలై 22, 1925 న మహబూబాద్ జిల్లా చిన్న గూడూర్ లో జన్మించారు నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడు. తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. పలు సినిమాలకు గేయరచయితగా పనిచేశాడు. ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యరంగంలో కృషిచేసినవారికి తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారం అందజేస్తోంది వీరి తల్లిదండ్రులు దాశరథి వెంకటాచార్య వెంకటమ్మ బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిహైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్‌స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలను భవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. "రైతుదే తెలంగాణము రైతుదే. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని





గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ "అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదు లోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది, నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారు స్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తో ము కోవడా నికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగస్టు 15 నుండి 1983 వరకు పనిచేశాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5వ తేదీన కన్నుమూశాడు దాశరథి.వీరు ఎన్నో రచనలు, చేసి పలు అవార్డులు, బిరుదులు అందుకున్నారు వీరు జన్మించిన మహబూబాద్ జిల్లాకు దాశరది జిల్లాగా పేరు పెట్టాలి వీరిని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి వారి రచనలు అధ్యయనం చేయాలి

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా జూలై 22 న ప్రసిద్ధ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా 9848445134**

## శంషాబాద్ తిరుపతి ఫ్లైట్‌లో సాంకేతిక లోపం ..




**చట్టం, శంషాబాద్:** రన్ వేపై వెళ్తుండగా సాంకేతిక లోపం గుర్తించిన పైలట్ వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడతో మరో విమానంలో ప్రయాణికులను పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శంషాబాద్ నుండి తిరుపతి కి బయలుదేరాల్సిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఆ విమాన సర్వీసును రద్దు చేశారు. తిరుపతికి వెళ్లాల్సిన స్పైస్ జెట్ ఎస్జీ2138 విమానం రన్ వేపై వెళ్తుండగా పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించారు. వెంటనే పైలట్ సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీంతో తిరుపతికి వెళ్లాల్సిన ఈ విమానాన్ని రద్దు చేస్తున్నట్లు స్పైస్ జెట్ ఎయిర్ వేస్ అధికారులు ప్రకటించారు. ఈ విమానంలో తిరుపతికి వెళ్లాల్సిన 54 మంది ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరో విమానంలో పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిని కలిసిన బంగారు దీపక్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు దీపక్ ఇటీవల టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గజ్జల కాంతాన్ని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి హార్దిక అభినందనలు తెలియజేశాడు. రానున్న రోజుల్లో చట్టసభలలో అడుగుపెట్టి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలవాలన్న ఆకాంక్షను దీపక్ వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మేడిపల్లి మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## 22న దాశరథి శత జయంతి ఉత్సవాలు



**చట్టం నిజామాబాద్ :** శ్రీ రఘునాథ ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖిల్లా రామ మందిర ప్రాంగణంలో దాశరథి ని బంధించిన జైలు యందు మంగళవారం ఉదయం 10:30 నిమిషములకు దాశరథి శతజయంతి కార్యక్రమం నిర్వహించబడునని ప్రతినిధి తాటి వీరేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు కవులు కళాకారులు పాత్రికేయులు దేవాలయం ట్రస్ట్ సభ్యులు జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఇతర అధికారులను ఇతిహాస సంకలన సమితి వారిని పాల్గొనుటకు ఆహ్వానించనైనది ఈ సందర్భంగా కళాకారులను గాయకులను ఆలయ కమిటీ వారు సన్మానం గావించెదరు దాశరథి మధుర గేయాలను గాయకులచే వినిపించబడును ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

## నూతన భవనాల స్థలాన్ని పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**చట్టం ఇంద్రల్వాయి :** ఇంద్రల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఎంఈఓ కార్యాలయాలు కొత్త మండలంగా ఏర్పడినప్పటి నుండి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మండలంలోని 787 సర్వే నంబర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల పాటు పాలనలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు కార్యాలయాల కోసం భవన స్థలాన్ని కూడా సేకరించలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ త్వరలో 787 నంబర్ స్థలాన్ని సర్వే చేయించి, శాశ్వత భవనాల నిర్మాణం ప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్థల పరిశీలన సందర్భంగా ఎమ్మార్వో వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఎంపీటీసీ చింతల కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, జంగిల్ లక్ష్మి, ఎల్ఐసి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి



**చట్టం శంకరపట్నం :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, తద్వారా ఇందిరా గాంధీ కలలను సాకారం చేయాలని కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాలకు ముగ్గు పోసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇసాముద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం, సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సృజనను సన్మానించిన బిక్యానాయక్



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సృజనను రామాయంపేట ప్రాంతానికి చెందిన నర్సంపల్లి పెద్దతండా సీనియర్ నాయకుడు, పిఎసిఎస్ డైరెక్టర్ బిక్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి సాంబశివ ఆలయంలో గోరింటాకు సంబరాలు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మొగుళ్ళపల్లి మండలంలో ఉన్న సాంబశివ దేవాలయంలో సోమవారం మండలంలోని ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఆర్య వైశ్య అధ్యక్షులు బజ్జూరి భాగ్యలక్ష్మి ఉపాధ్యక్షులు షాలిని, కోశాధికారి మంజుశ్రీ, మండలంలోని ఆర్య వైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ఏఐ ఆర్టిఫిషియల్ 'అఫీషియల్'



దేశంలో ఇప్పటివరకు ఎంతో సాంకేతికతను అందిపుచ్చుకున్నాం, వచ్చే ప్రయోజనాలు, లాభాలు, సమస్యలు, పరిష్కారాలు అన్నింటినీ ఎదుర్కొన్నాం. అయితే ఈ మధ్యకాలంలో మన దేశంలో సాంకేతిక రంగానికి సంబంధించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్కువ మక్కువ సంపాదిస్తోంది. నెక్స్ట్ జనరేషన్ కు AI అనేది జీవితంలో భాగస్వామ్యం కావడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. చాలామంది సైంటిస్టులు, ఇతర శాస్త్రజ్ఞులు ఏఐ ప్రాధాన్యతను ప్రజెంటేషన్ చేస్తున్నారు. అయితే మన దేశంలో ప్రస్తుతం ఏఐ ప్రతిక్షేపించడానికి తగిన బలం ఉంటుందా అనే ప్రశ్న మెలుగుతోంది. కంప్యూటింగ్ అన్ని వ్యవస్థలకు ప్రాధాన్యమైంది. ఒకప్పుడు కంప్యూటర్ బొమ్మల భవిష్యవాణి విని ఆ బొమ్మలు చెప్పే భవిష్యత్తు రూపాన్ని ఊహించుకునే వాళ్ళం. AI వచ్చాక భవిష్యత్తు డేటా ఏవిధంగా ఉండబోతుందో ఊహ చిత్రం ద్వారా చూపించేస్తోంది. ఏఐతో కాలాన్ని, వేగాన్ని పొదుపు చేసే పనిలో దేశం నిమగ్నమయింది. మన దేశం ఉపాధి, ఉద్యోగం, నిరుద్యోగం అనే నినాదానికి అంటి పెట్టుకొని ఉన్న విషయం తెలిసిందే. మరి ఈ విషయంలో ఏఐ లాంటి భరోసా ఇవ్వగలుగుతుందో అన్న ఊహగానాలు వెళ్ళువెత్తుతున్నాయి. AI ప్రయోజనాలు, నష్టాల విషయానికి వెళ్తే AI చాలా తక్కువ సమయంలో పనిచేసే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చి సృజనాత్మక మార్గాల్లో ఉద్యోగుల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. డైలీ చేస్తున్న పనిని విసుగు లేకుండా చురుకుగా చేస్తుంది. ఉత్పాదికతలో ఉద్యోగులు ఇతర అంశాలపై దృష్టి పెట్టేందుకు శక్తి, అవకాశాన్ని ఇవ్వగలుగుతుంది. AI అద్భుతమైన వేగంతో భారీ మొత్తంలో డేటాను విశ్లేషించగలదు. ఖచ్చితమైన సమాచారం అందివ్వగలదు. ఉద్యోగుల ఆత్మవిశ్వాసం, సామర్థ్యం పెంచుతుంది. ఒత్తిడి తగ్గిస్తుంది. అయితే మానవులు నిర్వహించే పనులు, ఉద్యోగాలు పోతాయన్న భయం ఉంది. మానవ స్పర్శ లేకపోవడం, మనసులో ఓదార్పు, భరోసా, సానుభూతి ఇలాంటి విషయాల్లో మానవులే ఉత్తమంగా ఉంటారు. ఏఐ మానవ సంబంధాలను దూరం చేసే అవకాశం ఉంది. డేటా విషయంలో గోప్యతకు సమస్య వస్తుంది. ఉండాలి అంటే వచ్చే ప్రతి కొత్త టెక్నాలజీకి అనుగుణంగా ఉండాలి. AI వ్యవస్థలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో తెలియదు ఒకవేళ తీసుకునే నిర్ణయం విరుద్ధమైన కూడా స్వాగతించాల్సిందే. AI తో నష్టాల సమాచారం కూడా అందుబాటులో ఉండాలి. ఇక మానవ శ్రామిక విధానానికి AI ఏ విధమైన జవాబుదారితనం అందించగలదు అనేది ప్రశ్నార్థకమే. శ్రామిక విధానానికి కొంతమేర నష్టం కలిగే అవకాశం కనిపిస్తుంది. మానవ ప్రేరిత కార్యకలాపాలకు శ్రామిక నిర్ణయాల విషయంలో మానవ ధర్మానికి దగ్గరగా ఉండే అవకాశం ఉండదు, సరైన సమాచారం లేకపోవచ్చు.

**[ పట్ట. హరి ప్రసాద్, జర్నలిస్ట్ ] { 8790843009 }**

## ప్రపంచ మెదడు దినోత్సవం మెదడుకు రక్షణ, భవిష్యత్తుకు భరోసా! మెడికవర్ హాస్పిటల్స్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి సంవత్సరం జూలై 22న ప్రపంచ మెదడు దినోత్సవాన్ని జరుపుకుంటారు. మెదడు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, మెదడు సంబంధిత వ్యాధుల నివారణ మరియు చికిత్స గురించి ప్రజలకు తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. శరీరం మొత్తాన్ని నియంత్రించే మెదడు, మన ఆలోచనలు, భావాలు, కదలికలు, జ్ఞాపకశక్తి మరియు శరీర విధులను పర్యవేక్షిస్తుంది. అందుకే మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరికీ అత్యవసరం. ప్రస్తుత జీవనశైలిలో, ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, పోషకాహార లోపం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాలు మెదడు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీని ఫలితంగా స్ట్రోక్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, డిమెన్షియా, బ్రెయిన్ ట్యూమర్‌లు వంటి న్యూరోలాజికల్ సమస్యలు పెరుగుతున్నాయి. చిన్న వయసు నుంచే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం.

**మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని ముఖ్యమైన పద్ధతులు:**

**సమతుల్య ఆహారం:** పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి.

**క్రమం తప్పకుండా వ్యాయామం:** శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచి, జ్ఞాపకశక్తిని మరియు ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**తగినంత నిద్ర:** ప్రతిరోజూ 78 గంటల నాణ్యమైన నిద్ర మెదడుకు విశ్రాంతినిచ్చి, అది సరిగా పనిచేయడానికి సహాయపడుతుంది.

**ఒత్తిడిని తగ్గించుకోవడం:** ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి మెదడుపై సానుకూల ప్రభావం చూపుతాయి. కొత్త విషయాలు నేర్చుకోవడం, పజిల్స్ సాల్వ్ చేయడం, పుస్తకాలు చదవడం, ఆటలు ఆడటం వంటివి మెదడును చురుకుగా ఉంచుతాయి.

**క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు:** ఏదైనా మెదడు సంబంధిత సమస్యల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

ఈ సందర్భంగా, డా. కృష్ణా ఆదిత్య న్యూరో సర్జన్ మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ మాట్లాడుతూ, "మెదడు స్ట్రోక్ అనేది తెలియకుండానే ఒక వ్యక్తిని కుంగదీసే ప్రమాదకరమైనది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని ఒక్కసారిగా వికలాంగుడిగా మార్చగలదు. కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా కారణం కావచ్చు. అందుకే మెదడు ఆరోగ్యం పట్ల అవగాహన చాలా అవసరం. ముందస్తుగా లక్షణాలను గుర్తించి, సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని అన్నారు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అనేది మనందరి బాధ్యత. ఆరోగ్యకరమైన మెదడుతోనే ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపగలం. ఈ ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా, మన మెదడు ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహిద్దాం!

## ఎమ్మెల్యే గండ్ర వ్యాఖ్యలపై తీవ్ర ఖండన




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని.ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్లో లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం లో రాజకీయ నాయకులకు, అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ ఆశయాలు లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న పత్రిక, మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా .ఈరోజు మీరు అధికారంలోకి రావడానికి అదే అవమానించబడ్డ మీడియా కారణమని మీకు తెలియజేస్తున్నా జర్నలిస్టు సోదరులు లేకుంటే మీరు చేసిన ప్రోగ్రాములు మీరు చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేవా అని అడుగుతా ఉన్నా మరి ఏ ఆశ లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వానైనా ఎండైనా ఏ సమయంలోనైనా వెనకకుంట జనకకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకువచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తా ఉన్నారు. మీ ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ ఈరోజు మీడియా సోదరులు చేస్తా ఉన్నారు కాబట్టి తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాగా రైసింగ్ క్లబ్ శ్రమదాన కార్యక్రమం



**చట్టం, కమలాపూర్ :** కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో "వైట్ టిషర్ట్ మూవ్'మెంట్" కార్యక్రమంలో భాగంగా... సోమవారం కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వైట్ టీ షర్ట్ ఇన్షియేట్ క్లబ్ మెంబర్ దూడ శ్రీకాంత్ రాగా రైసింగ్ క్లబ్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామానికి చెందిన నాయకులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీరవెల్లి గ్రామంలో బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ



**చట్టం, సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి స్వామి,జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వక్తలు మాట్లాడుతూ... ప్రపంచానికే శాంతి మార్గాన్ని చూపెట్టింది గౌతమ బుద్ధుడు అని అంబేద్కర్ తన చివరి రోజులలో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు అని అన్నారు. ఈరోజు బిరవల్లిలో మాల సంఘ సభ్యులు అందరూ కలిసి గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ఎల్లన్న, కుల పెద్దమనిషి రాజేశ్వర్, తాళ్ల చిన్నయ్య, నిమ్మల ప్రేమానందం, మురళి, నిమ్మల గంగాధర్, ఎర్రన్న, రాజు, సాయి అన్న, నరసయ్య, బిఎస్ఐ జిల్లా ట్రెజరీ చేపూరి అడెల్లు, మాల మహానాడు జిల్లా ట్రెజరీ రోడ్డ గంగన్న, మాల సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంటికే దుండగుల గురి



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నెలలో రెండు మూడుసార్లు తాళం వేసి ఉన్న ఇండ్లను చూసి దుండగులు గురిపెట్టి చోరీకి పాల్పడుతున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుభకార్యాలకు ఇతర పనులకు కుటుంబ సభ్యులు వెళ్లిన సమయం చూసి గుర్తుతెలియని దుండగులు పక్క ప్రణాళిక ప్రకారం ఇంట్లో చేరబడి విలువైన వస్తువులు అపహరించడం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఈ సందర్భంగా భవిష్య పట్టణంలోని సాయి నగర్ కాలనీలో అద్దెకుంటున్న సాగర సామ్రాట్ కొడుకు అనారోగ్యం కారణంగా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం రాత్రి అడ్మిట్ కాగా కుటుంబ సభ్యులందరూ ఆసుపత్రిలో ఉన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడగా ఈ చోరీలో 830 తులాల వెండి 50 వేల నగదు రూపాయలు దొంగలిచ్చినట్లు బాధితులు తెలిపారు. అనంతరం కాలనీవాసులతో కలిసి భైంసా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసును దర్యాప్తు ప్రారంభించారు అనంతరం పోలీసులు మాట్లాడుతూ ఎలాంటి వారైనా సరే వారిని పట్టుకొని శాఖపరమైన శిక్షలు విధిస్తామని ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకూడదని కాలనీవాసులకు పోలీసులు మన ధైర్యాన్ని అందించారు.

## ఎమ్మెల్యే నాయినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డినీ తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ కన్వీనర్ తౌటం రవీందర్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరవీందర్, కమలాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, హుజురాబాద్ నాయకులు బాబు, వంశీ, విష్ణుదాసు, పరశురాములు, వాసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో 'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ, దేశ జనాభాలో 72 శాతానికి పైగా ఉన్న బీసీలకు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో ఢిల్లీలో జాతీయ స్థాయి ఓబీసీ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బీసీలు పాల్గొంటారని చెప్పారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేయాలన్న డిమాండ్‌ను ఆయన వినిపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌ను గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని అమలు చేయకపోవడాన్ని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243D, 243T ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్ అమలు చేసే హక్కు ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి బీసీ సంఘాల నాయకులు, యువజన సంఘాలు, న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, మహిళా నేతలు, విద్యార్థి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసింగ్‌లో సరికొత్త ఒరవడి
## సీపీ సాయిచైతన్య చొరవకు ప్రజల ప్రశంసలు



**చట్టం నిజామాబాద్ :** ఒకప్పుడు తమ సమస్యలను చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాలంటే ప్రజలు భయపడేవారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలులో ఉన్నప్పటికీ, కొందరు పోలీసుల పనితీరు కారణంగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకోవడానికి వెనుకాడేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య, ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్న చర్యలు చేపట్టారు. ఒకవైపు పోలీస్ స్టేషన్లలో ప్రక్షాళన చర్యలు చేపడుతూనే, మరోవైపు ప్రతి సోమవారం "పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోయినా లేదా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను కలవచ్చని ఆయన ప్రజలకు సూచించారు. దీంతో బాధితులు ధైర్యంగా సీపీని కలిసి తమ బాధలను చెప్పుకుంటున్నారు. ప్రతి సోమవారం సీపీ కార్యాలయానికి బాధితులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే, రెండో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే భామని సవిత అనే మహిళ సీపీ కార్యాలయానికి వచ్చింది. ఇదే సమయంలో కార్యాలయంలోకి వెళ్తున్న సీపీ సాయిచైతన్య తన కారును ఆపి, సవితతో మాట్లాడారు. తన భర్త అదనపు కట్నం కోసం నిత్యం వేధిస్తున్నాడని ఆమె తన గోడును వెల్లబోసుకుంది. ఆమె దరఖాస్తును పరిశీలించిన సీపీ, తక్షణమే సమస్యను పరిష్కరించాలని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను ఆదేశించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచడంలో సీపీ సాయిచైతన్య తీసుకుంటున్న ఈ చర్యలు ఎంతగానో దోహదపడుతున్నాయి. ఆయన చేపట్టిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తోంది.

## కూతుర్ని రైలు ఎక్కించి తిరుగు ప్రయాణంలో తండ్రి మృతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా భైంసా మండల పరిధిలోని దేగాం గ్రామంలో దుర్ఘటన జరిగింది ఓ తండ్రి తమ కూతురు నిఖితకు బాసర రైల్వేస్టేషన్లో రైలు ఎక్కించి హైదరాబాద్ మహానగరంలో తమ విద్య కోసం పంపించే క్రమంలో ఈ దుర్ఘటన సంభవించింది, బాసర కు వెళ్తుండగా ప్రయాణంలో భాగంగా ప్రమాదవశత్తు కాలం కాటు వేసి అదుపుతప్పి ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు ప్రమాదం చోటుచేసుకుంది సంఘటన స్థలంలోని తండ్రి అక్కడక్కడ మృతి చెందాడు. ఈ దుర్ఘటన సోమవారం వేకువజామున సంభవించింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కూతురు విద్యాభ్యాసం కోసం హైదరాబాద్ మహానగరంలో చదువుకోగా. కూతురూ కుబీర్ మండలం డి నిఖిల విద్య కోసం రాష్ట్ర రాజధానిలో చదువుతుండగా తండ్రి దొంతుల గణేష్ (42)రిటైర్డ్ ఆర్మీ కుబీర్ పట్టణానికి చెందిన వారే, ఈ సందర్భంగా భైంసా మండలం దేగాం సమీపాన బ్రిడ్జ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు బోల్తా పడింది. దీనితో కూతురు తీవ్ర గాయాలకు పాలవగా తండ్రి అక్కడక్కడే మరణించారు ప్రస్తుతం కూతురు నిఖిల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు .

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
మంగళవారం
22.07.2025



# రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం




**చట్టం నిజామాబాద్:** స్థానిక న్యాల్కల్ రోడ్ నందుగల రోటరీ కమ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 73వ వార్షిక ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినదని నూతన అధ్యక్షులు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ వార్షిక సంవత్సరం 2025 26 యొక్క అధ్యక్ష శ్యామ్ అగర్వాల్ కార్యదర్శులు గోవింద్ జవహర్ తోపాటు కార్యవర్గ సభ్యులతో పాటు నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ 2025 27 చైర్మన్ ఆకుల అశోక్ మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అతిథి మరియు ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా రోటరీ జిల్లా 3150 గవర్నర్ Dr. రామ్ ప్రసాద్, ప్రత్యేక అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ డి గౌతమ్, ఇండక్షన్ ఆఫీసర్ గా రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ Dr. M. జైపాల్ రెడ్డి హాజీరవడం జరిగినదానీ తెలిపారు. డిస్టిక్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ 73 సంవత్సరా నుండి సమాజానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ నిజామాబాద్ రోటరీ క్లబ్ రోటరీ జిల్లా 3150 లో ప్రత్యేక స్థానం సంపాదించినదని తెలపడం గర్వంగా ఉంది అన్నారు. ఇకముందు కూడా విశేషమైన ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశం అంతర్జాతీయ స్థాయిలో కూడా పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. పిడిజి గౌతమ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ నిజామాబాద్ క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందులో ముఖ్యంగా ఆరోగ్యం , విద్య వంటి అంశాలలో సహకారాలు అందిస్తారని తెలిపారు. అసిస్టెంట్ గవర్నర్ జయపాల్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క సంస్థకు యువతే ముఖ్యమైన ఆదరణని తెలిపారు. అనంతరం వీరంతా నూతన క్లబ్ మరియు ట్రస్ట్ సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమములో మాజీ అధ్యక్ష కార్యదర్శులు బిరెల్లి విజయరావు, ఆర్ గంగారెడ్డి, ట్రస్ట్ మాజీ చైర్మన్ వేద్ ప్రకాష్ మిట్టల్ లతోపాటు మాస్టర్ ఆఫ్ సెర్మని గా రాజ్కుమార్ సుబేదార్ , డాక్టర్ అంకితగర్వాల్, కోశాధికారి 2024 25 భరత్ పటేల్, కోశాధికారి 202526 జుగల్ జాజు లతో పాటు అధిక సంఖ్యలో రోటరీ కుటుంబ సభ్యులు, మార్వాడి సమాజ్ సంఘ సభ్యులు, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, బాపూజీ వచనాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులు, రాజస్థానీ శిక్ష సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల వివరములు**

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 2025- 26 కార్యవర్గం**

అధ్యక్షులు శ్యాంసుందర్ అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ జాజు, సహాయ కార్యదర్శి భరత్ పటేల్, ఉపాధ్యక్షులు గంగారెడ్డి, బాబురావు, సర్జన్ ఎట్ ఆర్మ్స్ మోటూరి మురళి, డాక్టర్ నవీన్ మాలు, క్లబ్ ట్రైనర్ ఆకుల అశోక్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జ్ఞాన ప్రకాష్ డైరెక్టర్లు గా సతీష్ షా, రాజు సుబేదార్, శ్రీనివాసరావు, పవన్ పాండే, దర్శన్ సింగ్, కమల్ ఇనానీ అడ్వైజర్లుగా పి డి జి గౌతమ్, సురేందర్ , నరసింహారెడ్డి, ఇంగూ రాజేశ్వర్,హరి ప్రసాద్, జగదీశ్వర్ రావు,లతోపాటు నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ 202527 కార్యవర్గ సభ్యులు చైర్మన్ ఆకుల అశోక్, వైస్ చైర్మన్ కమల్ ఈనాని, కార్యదర్శి జ్ఞాన ప్రకాష్ కోశాధికారి బాస ప్రకాష్, సభ్యులు దిరాజ్ రెడ్డి, బాబురావు, హీతేన్ బిమాని లు పాల్గొన్నారు.

## యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో సభ్యత్వ నమోదు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి ఆధ్వర్యంలో సిద్దిపేట మండలం తడకపల్లి గ్రామంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ బాలుర హాస్టల్లో యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమలో విద్యార్థులు చాలా ఆసక్తిగా తమ పేరును నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ విద్యార్థి అంటే కేవలం పుస్తక పఠనం చేస్తే మాత్రమే సరిపోదు, సమాజ పఠన చేసినప్పుడు మాత్రమే తాను నిజమైన విద్యార్థిగా మారతాడు. కాబట్టి ప్రస్తుతం సమాజంలో ప్రభుత్వ విద్యా రంగం పట్ల ఏ విధంగా వ్యవహరిస్తుంది, హాస్టళ్ళల్లో లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల యొక్క పరిస్థితిలు ఎలా ఉన్నాయి వాటిపట్ల ప్రభుత్వాలు, అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారు, మరియు సామాన్య, మధ్య తరగతి పేద కుటుంబాలకు సంబంధించిన తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకు మంచి చదువు అందించడం కోసం ఎన్ని కష్టాలు పడుతున్నారు అనేది విద్యార్థులు తెలుసుకోగలిగినప్పుడు మాత్రమే వారు పూర్తి శ్రద్ధతో చదువుకోగలరు. అలాగే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులంతా కూడా యూఎస్ఎఫ్ఐ లాంటి విద్యార్థి సంఘంలో చేరి విద్యారంగం పట్ల, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారాల మీద అధ్యయనం చేసి సాధించడం కోసం పోరాటాలు నిర్వహిస్తున్నప్పుడే భవిష్యత్తులో మంచి నాయకుడిగా తయారవతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వినయ్, హేమంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా నాయకురాలు ను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్



**చట్టం / పరకాల :** వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామానికి చెందిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు తీగల సునిత అనారోగ్య రీత్యా హనుమకొండలోని యశస్వి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటుండగా ఈ రోజు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య దంపతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమకొండలోని యశస్వి హాస్పిటల్ ను సందర్శించి కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలు తీగల సునీత గారిని పరామర్శించి సునీత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సునీత ఆరోగ్య పరిస్థితి విషయమై సంబంధిత డాక్టర్లతో మాట్లాడి సునీత గారు ఎప్పుడు కోల్కుంటారనే వివరాలు అడిగి తెలుసుకుని సునీత తొందరగా కోలుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు . తీగల సునీత ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ కట్ర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ కార్యదర్శి కొండేటి మధుకర్ మరియు యూత్ నాయకులు దొమ్మాట రాము ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీలో ఖని సీనియర్ జర్నలిస్టులకు చోటు..!



**చట్టం రామగుండం :** టి యూడబ్ల్యుజే, ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీలో ఖని' సీనియర్ జర్నలిస్టులకు చోటు దక్కింది. జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్ట్ పందిళ్ళ శ్యాంసుందర్, కె ఎస్ వాసులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అలాగే జిల్లా ఎన్నికలలో కీలక పాత్ర వహించిన దబ్బెట శంకర్ ను కార్యవర్గ సభ్యులుగా నియమించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా ప్రధమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. సమావేశానంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్ జిల్లా కమిటీలను ప్రకటించడం జరిగింది. ఈ కమిటీలలో గోదావరిఖని కి చెందిన సీనియర్ జర్నలిస్టులు పందిళ్ళ శ్యాంసుందర్, కె ఎస్ వాసు లను జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్లు గా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా దబ్బెట శంకర్ ను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ... టి యూ డబ్ల్యూ జే, ఐ జేయు పెద్దపల్లి జిల్లా కమిటీ లో నియమించినందుకు జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ తో పాటు జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముద్ర లోన్ పేరుతో సైబర్ క్రైమ్

**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పరమల్ల గ్రామంలో ఫేస్బుక్ లో వచ్చిన ముద్ర లోన్ ద్వారా కి చెందిన మరిపల్లి సాయ గౌడ్ సైబర్ క్రైమ్ ద్వారా నగదు పోగొట్టుకున్నట్లు, ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సైబర్ క్రైమ్ ఫేస్బుక్లో ముద్ర లోన్ యాడ్ చూడగా దాని ఓ పెన్ చేయగా అందులో ఒక నెంబర్ రాగా అతని మెసేజ్ అయినా అతను ఒక నెంబర్ కి ఫోన్ చేయమనగా దానికి ఫోన్ చేయగా 15 లక్షల లోన్ ఎలిజిబిలిటీ ఉందని దానికి కొంత అమౌంట్ కట్టాలని చెప్పగా అతనిని నమ్మి మొదటగా 6,500 తర్వాత 24000 రూపాయలు కట్టగా మరో 49000 కట్టమనగా తనకు అనుమానం వచ్చి అతని ఆఫీస్ అడ్రస్ అడగక అతను చెప్పిన అడ్రస్ దగ్గరికి వెళ్లి చూడగా అక్కడ ఎటువంటి ఆఫీస్ లేకపోవడంతో నేను సైబర్ నేరానికి గురయ్యారని గ్రహించడంతో వెంటనే వెంటనే అప్రమత్తమై పోలీసువారికి ఫోన్ చేయగా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయమనగా ఆ నెంబర్ కి ఫోన్ చేయగా ఫోన్ చేయగా సైబర్ నేరం జరిగిందని తెలిసిందన్నారు. బాధితుడు మరిపల్లి సాయ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**చట్టం కథలాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం అంబారిపేట గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి వారి దేవాలయ ఆవరణలో మొక్కలు నాటారు.. అనంతరం శ్రీ ఓంకారేశ్వర స్వామివారిని దర్శించి కథలాపూర్ మండలం పరిధిలో ఇటీవల మంజూరి అయినా 14 లక్షల విలువ గల 35 ముఖ్యమంత్రి సహాయానికి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని తెలిపారు...ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. .మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని దీనివల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. అడవుల్లో పళ్ళమొక్కలు పెంచడం వలన వన్య ప్రాణులకు కూడ ఉపయోగం ఉంటుంది అన్నారు..ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.

## గజ్వేల్ నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశం

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** పజ్ఞాపూర్‌లోని ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తాజా సర్వేల ప్రకారం, 31 జిల్లా పరిషత్‌లలో కనీసం 1618 జెడ్పీలు బీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని 26 మండలాల్లో మెజారిటీ విజయం సాధించాలనే లక్ష్యంతో అందరూ కుటుంబంగా పని చేయాలని పిలుపునిచ్చారు. "ఆత్మవిశ్వాసం ఉండాలి, కానీ అతి విశ్వాసం వద్దు. ప్రజలకు బీఆర్ఎస్ పాలనలో నీళ్ల వ్యాప్తి, చెత్త వ్యవస్థ, ఉద్యోగాల భద్రత వంటి అభివృద్ధిని గుర్తు చేయాలి," అని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఉద్యోగాల విషయంలో పెద్ద ఎత్తున అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్ పాలనలో లక్షా 68వేల ఉద్యోగాలు వచ్చాయని, కానీ ప్రస్తుత పాలనలో కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోయినా, పింఛన్లు కూడా కోతలు పెట్టారని అన్నారు. "ఇద్దరికి పింఛన్ ఇస్తాం అన్నారు, ఇప్పుడు రెండు నెలల పింఛన్లు ఎగ్గొట్టారు," అని ఆరోపించారు. రైతుల సమస్యలపై కూడా స్పందించారు. యూరియా కోసం పాస్ పుస్తకాలు, చెప్పులు పెట్టుకునే స్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో రైతు బంధు నిరాటంకంగా అందిందని, 11 విడతల్లో 73వేల కోట్ల రూపాయలు రైతులకు అందాయని గుర్తు చేశారు. "పాలన చేతగాదు, మాట తప్పడం, కేసుల భయంతో ప్రశ్నించకుండా ఉండేలా చేయడం... ఇదే ప్రస్తుత పరిస్థితి. అన్ని వర్గాలు — యువత, రైతులు, మహిళలు — మోసపోయారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలి," అని అన్నారు. గజ్వేల్ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని, అన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలన్న ఆశయం వ్యక్తం చేశారు.



## ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల ప్రొసీడింగ్ అందజేత



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమం ఐలాపూర్ లో 4 లక్షల రూపాయలు ప్రొసీటింగ్ కాపీనీ ఈరోజు రాచకొండ యాదగిరి బాబు జిల్లా అధ్యక్షులు చేతులు మీదుగా ప్రోసిడింగ్ కాపీ ఆశ్రమ భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్ మండల అధ్యక్షులు పంచరీ విజయ్, సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం, మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, ఐలాపూర్ గ్రామ బూతు అధ్యక్షులు ఎలేటి రాజు, అల్లూరు రాజారెడ్డి, అన్నెల సురేష్, భీమనాతి మదన్, గాడి పెల్లి రాజశేఖర్, కటకం నాగరాజు, జలంధర్, జుంగోని నారాయణ, వేల్పుల నరసయ్య, అంకం రవి, ఆశ్రమం అధ్యక్షులు మల్యాల బుచ్చి లింగం లింగమూర్తి, నరేష్, వేణు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి

▶ **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**చట్టం, శంషాబాద్ :** అమ్మవారి ఆశీస్సులు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్వి రాజ్ ముదిరాజ్, మల్చలం లింగమయ్య, దేవేందర్, తాళ్ల ఆంజనేయ గౌడ్, శివజి, తాళ్ల బిక్షపతి, చందనవెల్లి శ్రీనివాస్, మల్లేష్, మహేష్, రమేష్, విజయ్ కుమార్, ప్రశాంత్, అశోక్, తాళ్ల ప్రసాద్, ప్రవీణ్, మధు, సిద్ధు, మహేష్, విజయ్ సుమన్, శ్రీకాంత్, రాజ్, కృష్ణ, జంగయ్య, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అనుచిత వ్యాఖ్యలు సరికాదు.!



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జర్నలిస్టులపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని, ఈ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ఆర్టీఐ (యునైటెడ్ పర్ ఫోరమ్ ఫర్ ఆ ఆర్టిఐ) జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం భూపాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే తక్షణమే జర్నలిస్టుకు బహిర్గతమైన క్షమాపణ చెప్పి, మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు రాజకీయ నాయకులకంటే, అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ, ఆశయాలు, వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, వాటి పరిస్కానికి కృషి చేస్తున్నట్లుగా తెలిపారు.

## కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన యాదవ, కుర్మ సోదరులు



**చట్టం కథలాపూర్ :** కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమైన రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్టు పలువురు నేతలు ప్రకటించారు. అఖిల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన దానవేణి మల్లేష్‌యాదవ్ నేతృత్వంలో యాదవ, కుర్మా సామాజిక వర్గాలకు చెందిన 20 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వన మహోత్సవంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ అధిష్ఠానం, మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పుండ్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, పీసీసీ సభ్యుడు తొట్ల అంజయ్య, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ తదితర నేతలు పాల్గొన్నారు. వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆదినాయకత్వంలో జరిగిన ఈ చేరిక సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తమను ఆకట్టుకున్నాయని, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పాలన అవసరమని అభిప్రాయపడ్డారు.

## కుటుంబాలను పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ గౌడ్ ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించారు. సోమవారం బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, మృతి చెందిన రాజేష్ కుటుంబాన్నిపరామర్శించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. యుక్తవయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరమన్నారు. తీవ్ర వేదనలో ఉన్న రాకేష్ భార్య, తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే, వారి పిల్లల చదువులకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చింతగుట్ట గ్రామానికి చెందిన బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బొంతల సంపత్ తల్లి బొంతల నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చింతగుట్ట గ్రామానికే చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లేష్ ను పరామర్శించి యోగక్షేమాలు కనుక్కున్నారు. ఈ పరామర్శలో జక్కని సంజయ్ కుమార్ వెంట నాయకులు ఆడెపు నర్సయ్య, కలకోట సమ్మయ్య, బంటు రాజు కుమార్, చల్లా రాజుతో పాటు రాకేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చట్టం /పరకాల:** భారీ వర్షాల నేపథ్యంలో దామెర పోలీస్ సెషన్ పరిదిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దామర ఎస్సై అశోక్ సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్లో ఆవరణలో మాట్లాడుతూ మంగళ, బుధవారాలు భారీ వర్షాలు పడనున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు శిథిలమైన ఇళ్లలో ఉండకూడదని, లోతట్టు ప్రాం తాల్లో ఉండకూడదని సూచించారు. వర్షాలు పడే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉంటుందని, కాబట్టి చెట్ల కింద నిలబడవద్దని, గ్రామాల్లో ఎటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడినా వెంటనే డయల్ 100 లేదా గ్రామపంచాయతీకి సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## వర్షంతో వాయిదా పడిన కాంగ్రెస్ లో చేరిక ప్రోగ్రాం



**చట్టం, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో సోమవారం జరగాల్సిన ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు ప్రోగ్రాం వాతావరణం అనుకూలించక వర్షాల నేపథ్యంలో వాయిదా పడిందని టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్ తెలంగాణ రాజ్యాధికార సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ (బుల్లెట్) తెలిపారు. తిరిగి ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ అన్న ఆదేశాల మేరకు మరికొద్ది రోజుల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాయిన్ అవ్వడానికి అని వచ్చిన యువకులు కమలాపూర్ సబ్ స్టేషన్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి తాము కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అభివృద్ధి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి విధివిధానాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వాలనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార సమితి జనరల్ సెక్రెటరీ శనిగరపు పవన్ కొయ్యడ సునీల్ శనిగరపు శ్రీకాంత్ పుల్ల సునీల్ రాజ్ నాగార్జున మరియు భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## 24న కుట్టు మిషన్ల పంపిణీ



**చట్టం / నడికూడ:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా 24న గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరకాల పట్టణంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి (చందు), మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి తెలిపారు. మారుతి ఫంక్షన్ హాల్లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, సుధాటి వేంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పోషాల అశోక్ గౌడ్, మండల యూత్ నాయకులు ముస్కె రాము, పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, దోమ పవన్, దురిశెట్టి వెంకటేష్, కంధాల అశోక్, దండు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యేపద్మారెడ్డి



**చట్టం రామాయంపేట :** హావేలి ఘనపూర్ మండలంలోని స్కూల్ తండా లో మూడవత్. బాన్సీ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం మండల నాయకులు మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యేపద్మ రెడ్డి తెలుపగా వెంటనే స్పందించి పద్మ రెడ్డి బాన్సీ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.5,000/ ఆర్థిక సాయం చేశారు. బాన్సీ మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఆర్థిక సహాయంను స్కూల్ తాండ మాజీ సర్పంచ్ యశోద రంజా, మాజీ ఎంపిటీసీ మంగ్య నాయక్ లు సోమవారం బాన్సీ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు ఔరంగాబాద్ తండా మాజీ సర్పంచ్ లడికి పూల్ సింగ్, గ్రామ అధ్యక్షులు పాండు, నాయకులు బాధ్య నాయక్, గొప్య నాయక్, రంజిత్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు డా. ప్రతిమా రాజ్



**చట్టం నిజామాబాద్ :** సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ బోనాలు అని ప్రెస్టేజ్ ఆసుపత్రి ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్టేజ్ హాస్పిటల్ ఆవరణంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పుల చప్పుళ్లతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆడపడుచులకు తాంబూళం అందజేసి, పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా, ఆనందోత్సాహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని, అమ్మవారి దయ వల్ల వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ఎలాంటి అవరోధాలు లేకుండా, మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు.

## దత్తాత్రేయ మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండల పరిధిలోని చింతలబోరి గ్రామంలో సోమవారం శ్రీ దత్తాత్రేయ దేవాలయ నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున సి.జి.ఎఫ్ లో రూ 50 లక్షల నిధులతో శ్రీ దత్తాత్రేయ దేవాలయ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమాన్ని వేద పండితులు వేదా మంత్రోచ్చరణల మధ్య గణపతి, గౌరీ, పూజలు దత్తాత్రేయ మందిరంలో చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్ లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



చట్టం నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో గ్రామీణ మహిళలు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ స్వరాజ్య కంగ్టి మండల కోఆర్డినేటర్ మహానంద అన్నారు. 30 మంది మహిళలతో కలిసి శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18 నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న మహిళలకు నెల రోజులపాటు ఉచిత శిక్షణ, ట్రైనింగ్ సర్టిఫికేట్ ఇచ్చి, 50 శాతం సబ్సిడీపై కుట్టు యంత్రాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com